క్లుప్తంగా

వివాదంలో పంచాయతీ బోరు

వేములపల్లి(మాడుగులపల్లి) : మండలంలోని గోపాలపురం గ్రామంలో గల సర్వే నంబర్‌లో 600లో గ్రామపంచాయతీ బోరు వివాదంలో చిక్కుకుంది. గ్రామంలో ఇదే ప్రదేశంలో గతంలో మంచినీటి ట్యాంక్‌ను కూడా నిర్మించి అదే చోట గ్రామపంచాయతీ నుంచి బోరు వేశారు. దీంతో గ్రామానికి చెందిన నీటిని ఈ బోరు ద్వారానే సరఫరా చేశారు. బోరు వేసినప్పటి నుంచి కొన్ని రోజులు సజావుగానే కొనసాగినా ఆ బోరు వేసిన భూమిని తాము కొనుగోలు చేశామని గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వాటర్ ట్యాంక్ చుట్టు ప్రహరీ గోడ నిర్మించారు. గ్రామస్తులు ప్రహరీ గోడను తొలగించి నీటి సరఫరాను కొనసాగించాలని కోరినా అతను పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నిర్మించిన ప్రహరీ గోడను గ్రామస్తులు రెండు రోజుల క్రితం తొలగించారు. ఇదేవిషయమై ఇరువర్గాలు నిడమనూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నట్లు సమాచారం.

సీపీఎం పట్టణ కమిటీ ఎన్నిక


మల్లు గౌతంరెడ్డి వన్‌టౌన్‌కార్యదర్శి


బావండ్ల పాండు టూటౌన్‌కార్యదర్శి

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ పట్టణ వన్‌టౌన్, టూటౌన్ కార్యదర్శులుగా మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ఇటీవల పట్టణంలో నిర్వహించిన 13వ మహాసభలో వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శులు మాట్లాడుతూ.. సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు.

గిరిజన సంఘం జిల్లా కార్యదర్శిగా ఎర్రనాయక్



మిర్యాలగూడ : గిరిజన సంఘం జిల్లా కార్యదర్శిగా దామరచర్ల మండలానికి చెందిన లావుడియా ఎర్రనాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన గిరిజన సంఘం జిల్లా మహాసభలో ఎర్రనాయక్‌ను సంఘం జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, నాయకులు పాపానాయక్, రవినాయక్, శ్రీను నాయక్, రవినాయక్, వినోద్‌నాయక్, హనుమంతునాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

షాట్‌పుట్ పోటీలో సత్తా చాటిన విద్యార్థిని

మిర్యాలగూడ : నల్లగొండలోని మేకల అభినవ స్టేడియంలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి షాట్‌పుట్ పోటీల్లో పట్టణంలోని సెయింట్ జాన్స్ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని ఎస్.సిరిమానిత ప్రతిభ చాటి మొదటి స్థానంలో నిలిచినట్లు పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యా సంస్థలైన సెయింట్‌జాన్స్, శిష్య పాఠశాలల్లో చదివే విద్యార్థులు క్రమశిక్షణ, చదువుతోపాటు క్రీడల్లో కూడా ముందుంటారన్నారు. షాట్‌పుట్‌లో జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించిన సిరిమానితను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

ఉపాధ్యాయ వృత్తికి మరింత వన్నె తేవాలి


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ

హుజూర్‌నగర్ : ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ ఉపాధ్యాయ వృత్తికి మరింత వన్నె తేవాలని ఎంఈఓ సైదానాయక్ అన్నారు. హుజూర్‌నగర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పి.దీనారాణి, ఆర్.వసంతరావు, ఆర్.నాగేశ్వరరావులకు శుక్రవారం పాఠశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించి సన్మానించారు. అదేవిధంగా పదోన్నతి పొంది ఆ పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు వై.సుజాత, డి.జనార్దన్‌రెడ్డి, సీహెచ్.రవీందర్ రెడ్డి, జి.జగదీశ్వర్‌రెడ్డి, కె.శ్రీనులకు స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జయవాణిదేవి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీదేవి, ప్రసాద్, ప్రభాకర్‌రావు, శేషగిరి, ఆస్మా ముబీన్, అరుణ, శ్రీకాంత్, క్రాంతిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

‘ఉపాధి’కి ప్రణాళికలు

- వలసల నిరోధానికి చర్యలు
- పంచాయతీల్లో పనుల గుర్తింపు
- కొనసాగుతున్న గ్రామసభలు
- వ్యవసాయ, అనుబంధ రంగాలకు ప్రాధాన్యం


పీఏపల్లి మండలంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

దేవరకొండ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివారించి కూలీలకు ఉపాధి పనులు కల్పించడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. అందులో భాగంగా ఆయా పంచాయతీల్లో ఇప్పటికే గ్రామసభల నిర్వహణ చేపట్టి పనుల గుర్తింపుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల్లో ఇప్పటికే కొన్నిచోట్ల గ్రామసభల నిర్వహణ పూర్తికాగా మరికొన్ని పంచాయతీల్లో సభల నిర్వహణ చేపట్టాల్సి ఉంది. ఉపాధిహామి పథకం ద్వారా పనులు చేపట్టేందుకు అధికారులు ప్రణాళికలు తయారు చేయనున్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను ఉపాధిహామీలో ఎలాంటి పనులు చేపట్టాలో గ్రామ అవసరాలకు ఎలా పనులు ఉపయోగపడతాయో తెలిసే విధంగా ఆయా మండలాల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి తీర్మానం చేయనున్నారు. .

చేపట్టబోయే పనులు వివరాలు ఇలా..

- పండ్ల తోటల ఏర్పాటు
- రైతుల భూములను సారవంతం చేయడానికి చెరువు మట్టిని తరలించడం
- కందకాల తవ్వకం,పంటచేల వరకు రోడ్ల నిర్మాణం
- చేపల కుంటల నిర్మాణం
- నీటి సంరక్షణ పనులు
- సాగునీటి కాలువల పూడికతీత

నియోజకవర్గంలో ఇలా..:

దేవరకొండ మండలంలో 39పంచాయతీలుండగా 20 పంచాయతీల్లో గ్రామసభలు పూర్తయ్యాయి.కొండమల్లేపల్లి మండలంలో 26పంచాయితీలు ఉండగా 16గ్రామాలు, ఉమ్మడి చందంపేట మండలంలో 47గ్రామపంచాయతీలుండగా 13, పీఏపల్లిలో 31 పంచాయతీలుండగా 10, చింతపల్లిలో 33గ్రామాలుండగా 22, డిండి మండలంలో 38పంచాయితీలు ఉండగా 6పంచాయతీల్లో గ్రామసభలు పూర్తయినట్లు అధికారులు పేర్కొంటున్నారు.

ప్రతి కూలీకి పని కల్పిస్తాం



దేవరకొండ మండల పరిధిలోని దాదాపు 20గ్రామ పంచాయతీల్లో ఇప్పటికే ఉపాధి పనుల గుర్తింపునకు గాను గ్రామసభలు నిర్వహించాం. గ్రామాల్లో ఏఏ పనులు చేయాల్లో గ్రామసభల్లో తీర్మాణాలు చేస్తారు. ప్రతి ఉపాధి కూలీకి పని కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటారు. ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలి.

– డానియల్, ఎంపీడీఓ, దేవరకొండ

మత్స్యకారుల సంక్షేమానికి కృషి


చెరువులో చేప పిల్లలను వదులుతున్న జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి

పెద్దవూర : మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పెద్దవూర చెరువులో ప్రభుత్వం ఉచితంగా అందించిన చేపపిల్లలను వదిలి మాట్లాడారు. మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావడం కోసమే ప్రభుత్వం చేపపిల్లలను పంపిణీ చేసి చెరువుల్లో వదులుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పావని సరోజ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పబ్బు యాదగిరి, నాయకులుఅటికం యాదగిరి, ఊరె వెంకన్న, బోయ నరేందర్ రెడ్డి, కిలారి మురళీయాదవ్, కర్నాటి పద్మారెడ్డి, అంజి, వెంకటయ్య, ఎండీ. హైమద్‌అలీ, లక్ష్మయ్య, సంజీవరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, రంజాన్, సతీష్, డైమండ్ బ్రదర్స్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థి ఉత్తమ ప్రతిభ


విద్యార్థి సిద్దుకు సర్టిఫికేట్, మెడల్‌ను అందిస్తున్న హెచ్‌ఎం బాలోజీ

పెద్దవూర : గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థి రమావత్ సిద్దును శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ నెల 5,6,7 తేదీల్లో వరంగల్ జిల్లా ఉట్నూర్‌లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐదో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. కబడ్డీ అండర్–17 విభాగంలో సిద్దు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చాడు. దీంతో జిల్లా జట్టు కబడ్డీలో ద్వితీయ బహుమతిని గెల్చుకుంది. దీంతో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు సిద్దుకు మెడల్‌తో పాటు సర్టిఫికేట్‌ను అందించింది. ఉత్తమ ప్రతిభ కనపర్చిన సిద్దును పాఠశాల హెచ్‌ఎం ధీరావత్ బాలోజీ, వార్డెన్ కొల్లు బాలకృష్ణ, పీడీ దుగ్యాల రామయ్య, ఉపాధ్యాయులు కూస్ రెడ్డి రాంరెడ్డి, ఎండీ.షబ్బీర్, బి.కృష్ణ, సైదులు, సురేందర్, సంధ్యా, శాంతి, షాహీన్‌బేగం, జ్యోతి, నాగేందర్, విద్యార్థులు అభినందించారు.

సీపీఐలో చేరిక


పార్టీలో చేరిన వారితో పల్లా నర్సింహారెడ్డి

దేవరకొండ : మండలంలోని పద్మట్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి సమక్షంలో శుక్రవారం సీపీఐలో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం ప్రజల పక్షాన నిలబడేది కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనన్నారు. ప్రజల సంక్షేమం కోసం సీపీఐ ముందుండి పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. పాలకులకు వ్యతిరేకంగా పోరాడి హక్కుల సాధనకు కమ్యూనిస్టు పార్టీ కృషి చేస్తుందన్నారు. సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు అవుతున్న సందర్భంలో పార్టీ పోరాట కార్యక్రమాలను, త్యాగాలను ప్రజలకు వివరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లా రంగారెడ్డి, దేవ సుదర్శన్‌రెడ్డి, కిన్నెర యాదయ్య, వలమల్ల ఆంజనేయులు, కాటం గోవర్ధన్, జంగయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో శుక్రవారం రాత్రి హైదరబాద్ రోడ్డులో ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 9మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్య చర్యలు తప్పవని పేర్కొన్నారు.


డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేస్తున్న ఎస్ఐ

అంగన్‌వాడీలను సద్వినియోగం చేసుకోవాలి


అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న సీడీపీఓ చంద్రకళ

వేములపల్లి : గర్భిణులు బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ చంద్రకళ అన్నారు. శుక్రవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న ఆహారంతో పోషకాహార లోపాన్ని అధిగమించాలన్నారు. తక్కువ బరువు ఉన్న పిల్లలను అంగన్‌వాడీ టీచర్లు గుర్తించి వారికి సరైన పోషకాహారం అందించాలన్నారు. రికార్డులను నిర్వహణను సక్రమంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రజిని, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణులు,చిన్నారులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : ఏఐటీయూసీ జిల్లా శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే ఎఐటీయూసీ నల్లగొండ శిక్షణా తరగుతులు ఈ నెల 11న మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, ఎఐటియూసి డివిజన్ కార్యదర్శి ఎండి.సయ్యద్‌నాయకులు లింగానాయక్, వల్లంపట్ల వెంకన్న, రహీం, టోని, జానీ, కిరణ్, ఉపెందర్, ప్రసాద్ పాల్గొన్నారు.

సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే


రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.శుక్రవారం యాదాద్రి పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ఉమ్మడి జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

పెంటమ్మ మృతి బాధాకరం

పెద్దఅడిశర్లపల్లి : గుడిపల్లి మండలంలోని కోదండాపురం గ్రామానికి చెందిన దేవరకొండ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండల్‌యాదవ్ తల్లి ముచ్చర్ల పెంటమ్మ మృతి బాధాకరం అని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం కోదండాపురంలో పెంటమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వల్లపురెడ్డి, ముత్యంరావు, అంజిరెడ్డి, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, రవి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.


మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్

పోలీస్ స్టేషన్ సందర్శించిన డీఎస్పీ


గౌరవ వందనం స్వీకరిస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్‌లోని సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకోని, రికార్డులను పరిశీలించి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు తమ బాధలను చెప్పుకోవడానికి వచ్చే ప్రజలపై సఖ్యతగా ఉండాలన్నారు. కేసులు పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వహిస్తే చర్యలు తప్పవన్నారు. అంతకు ముందు ఆయన పోలీసు సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శేఖర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

బీజేవైఎం సభ్యత్వ నమోదు

మిర్యాలగూడ అర్బన్ : భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు భాషిపాక శివశంకర్ మాట్లాడుతూ.. జాతీయవాదం స్ఫూర్తితో దేశంలో ఉన్న యువత భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని, విశ్వగురువుగా ఎదుగుతున్న భారత్‌ను చూసి తట్టుకోలేక దేశంలో విచ్ఛిన్నకర శక్తులు తీవ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చిలంచెర్ల అభి, జిల్లా నాయకులు భరత్, సాదినేని శ్రీనివాసరావు, హనుమంతరెడ్డి, బంటు సైదులు, పురుషోత్తంరెడ్డి, లక్ష్మారెడ్డి, బంటు గిరి, యాదగిరి, శివ, రాజిరెడ్డి, నాగిరెడ్డి, రామప్రసాద్, సైదులు పాల్గొన్నారు.


సభ్యత్వం నమోదు చేయిస్తున్న బీజేవైఎం నాయకులు

దాతల సహకారం అభినందనీయం


గోడ గడియారాలు అందిస్తున్న పూర్వ విద్యార్థులు

హాలియా : చదవుకున్న పాఠశాలకు పూర్వ విద్యార్థులు సహకారం అందించడం అభినందనీయమని ఎంఈఓ గుండా కృష్ణమూర్తి అన్నారు. హాలియా జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాల్లో 1995 నుంచి 2000 సంవత్సరంలో విద్యాభ్యాసం పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు సుమారు రూ. 10వేల విలువ చేసే ఆరు కుర్చీలు, 10 గోడ గడియారాలను పాఠశాలకు శుక్రవారం బహూకరించారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమ గురువులు చెన్ను నాగిరెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్లును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆలిండియా మహాసభ కరపత్రం ఆవిష్కరణ


కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని క్రాంతి జూనియర్, డిగ్రీ కళాశాలలో శుక్రవారం భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆలిండియా మహాసభ కరపత్రాన్ని ఆం సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కలమూరి పరుశురాం ఆవిష్కరించి మాట్లాడారు. మహాసభలను డిసెంబర్ 14, 15 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ కేంద్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించాలని, విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూఎస్‌ఎఫ్ఐ దేవరకొండ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ సొభాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఉచిత న్యాయ సేవలందిస్తాం

హుజూర్‌నగర్ : భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 39 ప్రకారం నిరుపేదలకు ఉచిత న్యాయ సేవలు అందిస్తామని జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని న్యాయస్థానంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో కక్షిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆర్టికల్ 29 ప్రకారం పౌరులకు సత్వర న్యాయం అందాలన్నారు. న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలు ప్రగాఢ విశ్వాసం కలిగి ఉన్నారని అది తమకు గర్వకారణమని పేర్కొన్నారు. అతి స్వల్ప సంఖ్యలో కేసులు పరిష్కరించబడుతుండడంతో న్యాయస్థానాలపై ఒత్తిడి ఏర్పడుతోందని, పెండింగ్ కేసుల భారం రోజురోజుకు పెరిగిపోతుండటం ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. అనంతరం న్యాయవాదులు, పోలీస్, రెవెన్యూ, న్యాయ శాఖ సిబ్బంది, న్యాయ సేవా సంస్థ సభ్యులు, కక్షిదారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, బాలకృష్ణ, ఎంఎస్ రాఘవరావు, వీజీకే మూర్తి, న్యాయశాఖ సిబ్బంది, పారా లీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేసి విద్యార్థినులకు తినిపిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా దామరచర్ల మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థుల నడుమ శుక్రవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థినులు చదువులో రాణించి భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు


హాలియా : సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు


మిర్యాలగూడ : కేక్ కట్ చేస్తున్న శ్రీనివాస్, తదితరులు

మిర్యాలగూడ : పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ 41వ వార్డులో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాదిల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి కృష్ణవేణి, మహేష్, ధనుంజయరెడ్డి, ఇబ్రహీం, విష్ణు, వెంకన్న, రాజు, మురళీ, పాల్గొన్నారు.

హాలియా : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు హాలియా పట్టణంతో పాటు తిరుమలగిరి(సాగర్) మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. అనుముల, తిరుమలగిరి మండలాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనుముల, తిరుమలగిరి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, కృష్ణ నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ సలహా దారు నరేందర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చౌరస్తా వద్ద మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యుగేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ముత్యాలు, శ్రీరాములు, రామస్వామి, జగన్‌నాయక్, రాణి రాజునాయక్, యాదగిరి పాల్గొన్నారు.

చందంపేట : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చందంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జర్పుల బద్యానాయక్, నాయకులు మల్లారెడ్డి, కరీం, నజీర్, సాధిక్, రమేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండ్రపల్లి నగేష్, కాశయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర: సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాదగిరి, నాగరాజు, పాల్గొన్నారు.

త్రిపురారం : నిడమనూరు, త్రిపురారం మండలాల్లోని ప్రధాన సెంటర్లలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య, పట్టణ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు రవి, సైదులు పాల్గొన్నారు.

డిండి : సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిచారు. ఈ సంధర్భంగా ఆ పార్టీ నాయకులు స్థానిక రాజీవ్‌గాంధీ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి సీఎంకు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం వృద్దులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రాములు, కాశన్న, లక్ష్మణ్, శ్రీనివాస్‌గౌడ్, దినేష్, వేణు, శ్రీశైలం, వెంకటేష్, రహీం, పాల్గొన్నారు.


కొండమల్లేపల్లిలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


పెద్దవూరలో..


చందంపేటలో..